# మహిషాసురమర్దిని

పౌరాణిక గాథ


డా.. టి. కళ్యాణీ సచ్చిదానందం

ఆవేళ పాతాళ లోకంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. దానవరాజు దనువు తన బలపరాక్రమాలతో తగిన నాయకుడు లేక చెల్లాచెదురై దేవతలకు భయపడి దాగివున్న రాక్షసులందరిని తన కుమారులు రంభ, కరంభుల సహాయంతో ఒక చోటికి చేర్చి దానవరాజ్య పునరుద్ధరణ చేసాడు. కులగురువు శుక్రాచార్యుల ఆశీస్సులకోసం ఆయన ఆశ్రమానికి వెళ్లాడు.

"దనుమహారాజా! దానవుల కీర్తి పతాకం మూడు లోకాలలో ఎగరాలన్న నా ఆశయానికి నాంది పలికి ఎనలేని సంతోషం కలిగించావు. అది పూర్తిగా నెరవేరడానికి నీ పుత్రులు నేను చెప్పిన విధంగా చేయడానికి సంసిద్ధులు కావాలి!" అన్నాడు శుక్రాచార్యుడు వాళ్లవైపు ప్రసన్నంగా చూస్తూ.

"చెప్పండి గురుదేవా! మీ ఆజ్ఞ శిరోధార్యం మాకు!" అన్నారు రంభ కరంభులు వినమ్రంగా.

"రంభ కరంభులారా! మీరిద్దరూ అమిత పరాక్రమవంతులే! కానీ దేవరాజు ఇంద్రుని జయించడానికి మీ బలపరాక్రమాలు, వృద్ధుడైన మీ తండ్రి భుజబలం సరిపోవు! అందుకు సమర్థవంతుడైన పుత్రుని కఠిన తపశ్చర్యతో మీరు పొందాలి!"



"చెప్పండి గురుదేవా! ఎవరిని తపస్సుతో ప్రసన్నం చేసుకోమంటారు? పుత్రులు లేని వెలితి మమ్మల్ని కూడా ఎంతో బాధిస్తున్నది!" అన్నారు రంభకరంభులు ఆత్రుతగా.

"మీ కోరిక శీఘ్రంగా నెరవేరాలంటే సంతానప్రదాత అగ్నిని ఆరాధించండి. దేవతలకు హవిర్భాగాలు లభించేది అగ్ని ద్వారానే! ఆ అగ్నిదేవుని తపస్సుతో మెప్పించి ఇంద్రుని ఓడించగల పుత్రుని ప్రసాదించమని వరం కోరండి!" అంటూ కర్తవ్యం ఉపదేశించాడు శుక్రాచార్యుడు.

★ ★ ★

"అగ్నిదేవాయనమః! ఓం అగ్నిదేవాయనమః!"

పంచాగ్నుల మధ్య నిలిచి రంభుడు చేస్తున్న కఠోర తపస్సు చివరకు ఫలించి, అగ్నిదేవుడు సాక్షాత్కరించాడు.

"రంభాసురా! నీ తపస్సుకు ప్రసన్నుడినైనాను! నీ మనోవాంఛితం ఏమిటో తెలుపు! తప్పకనెరవేరుస్తాను" అన్నాడు.

"అగ్నిదేవా! పుత్రభిక్ష కోరి నీ గురించి తపోదీక్ష పూనిన నాకు నా సోదరుడు కరంభునికి ఇంద్రుడు ఎన్నో విధాలుగా విఘ్నం కలిగించదానికి

ప్రయత్నించాడు. మకరి రూపంలో నా తమ్ముని వధించాడు కూడా! ఆ మాయావిని జయించగల పుత్రుడు కావాలన్న నా కోరిక నెరవేరేలా అనుగ్రహించు" అన్నాడు రంభుడు.

"అలాగే! నీవు మొదటిసారి ఎవరి కామిస్తే వారి వల్ల నీకు అటువంటి పుత్రుడు ఉదయించగలడు" అంటూ వరం ప్రసాదించాడు అగ్నిదేవుడు.

అదృశ్యంగా ఆకాశంలో నిలిచి వారిని గమనిస్తున్న ఇంద్రుడు చిన్నగా నవ్వుకున్నాడు.

"నన్ను జయించే పుత్రుడు కావాలట ఆ రంభాసురుడికి! ఎంత ఆశ! అతడిని మాయామోహితుడిని చేసి ఒక ఆట ఆడిస్తాను!" అనుకుంటూ రంభుడు వెళుతున్న మార్గంవైపు దృష్టి సారించాడు ఇంద్రుడు.

★ ★ ★

"ఆహా! లే పచ్చికతో కప్పబడ్డ ఈ గిరి శృంగం ఎంత నయనానందకరంగా వున్నది! ఈ సుందర పరిసరాలు నా హృదయాన్ని ఆనందభరితం చేస్తున్నాయి" అగ్నిదేవుని వరం పొంది ఆనందంతో పురానికి తిరిగి వెళుతున్న రంభుడు ప్రకృతి రమణీయతతో అలరారుతున్న గిరిశృంగం మీద విశ్రమించాడు! చుట్టూ కలయజూస్తున్న అతని చూపులు అల్లంత దూరంలో లేపచ్చిక మేస్తున్న మహిషాల మీద (గేదెలు) నిలిచాయి. వాటిలో నల్లని రంగులో నిగనిగలాడుతున్న కోడె వయసులోని ఒక మహిషి అతని హృదయాన్ని ఆకర్షించింది.

'ఏమిటీ వింత! తన హృదయం ఈ మహిషి మీద లగ్నమై మరలి రానంటున్నదేమిటి? ఏ విధంగా నిగ్రహించాలి ఆ వైపు పరుగెడుతున్న ఇంద్రియాలను?' అనుకుంటూ అప్రయత్నంగా అటువైపు అడుగులు వేసాడు. వివేకం కోల్పోయి ఆ మహిషిని బలవంతంగా అనుభవించాడు. అది చూసిన మరో మహిషం భీకరంగా అరుస్తూ అతని మీదకు లంఘించింది.

'ఎంతటి అనర్థం జరిగిపోయింది. తను పొందిన వరం చివరకు ఈ మహిషి పాలైంది. దాని గర్భాన జనించే పుత్రుడు తన కోరిక ఏ విధంగా తీర్చగలడు?'

జరిగిన దానికి విచారిస్తున్న రంభుడు తన మీదకు వస్తున్న మహిషంతో తలపడ్డాడు, కానీ బలమైన దాని శృంగాల తాకిడికి ప్రాణాలు కోల్పోయి నిర్జీవంగా నేల వ్రాలాడు.

★ ★ ★

"హ హ్హ హ్హ ! ఓహ్ హ హ్హ హ్హ"

"ఏమిటి ఇంద్రా! అంత సంతోషంగా వున్నావు? ఎవరి తపస్సునైనా భంగ పరిచావా ఏమిటి? నీ నవ్వు స్వర్గ ద్వారం వరకు వినవస్తున్నది సుమా!" ఏకాంతంగా ఆనందిస్తున్న ఇంద్రుడిని సమీపిస్తూ అడిగాడు నారదమహర్షి.

"అభివాదనం దేవర్షి! మంచి సమయానికే వచ్చారు. నన్ను జయించే పుత్రుడు కలుగుతాడన్న సంతోషంతో వెళుతున్న రంభాసురుడు నేను కల్పించిన మాయతో మహిషాల మధ్య చిక్కుకుని మరణించాడు. ఇక అతని పుత్రుని గూర్చి చింతించాల్సిన అవసరం లేదు నాకు. ఏమంటారు?" అన్నాడు ఆనందంగా ఇంద్రుడు.



"ఏమంటాను? నీవు తొందరలో ఒక విషయం గమనించలేదంటాను. ఆ గిరి శృంగం యక్షులదన్న సంగతి నీవు గమనించలేదా? వారు బలపరాక్రమాలలో మీకు సమానులే గదా! అక్కడ మహిషరూపాలలో అప్పుడు విహరిస్తున్నది ఆ యక్షులే సుమా! అందుకే రంభుడు మృతి చెందగానే అతను అనుభవించిన మహిషి రూపంలోని యక్షిణి అతని శరీరంతో సహగమనం చేయడానికి సిద్ధపడగా, ఆమె గర్భపాతమై మహాబలవంతుడైన పుత్రుడు జన్మించడం జరిగింది. మహిషాసురుడనే పేరుతో ఆ బాలుడు యక్షుల దగ్గర వృద్ధి పొందుతున్నాడు. ఈ విషయం నీకు చెప్పడానికే నేను వచ్చాను. ఇక ముందు ఏం జరుగనుందో? వస్తాను మహేంద్రా! నారాయణ, నారాయణ" అంటూ చల్లగా విషయం చెవిన వేసి కదిలాడు నారదుడు.

అంతవరకు ఆనందంతో పొంగిపోతున్న ఇంద్రుని హృదయంలో భయాందోళనలు చోటుచేసుకున్నాయి నారదుడు చెప్పిన వార్త విని.

★ ★ ★

యక్షుల పెంపకంలో అనేక మాయా విద్యలలో ప్రావీణ్యం పొంది అమిత బలపరాక్రమశాలిగా వృద్ధి పొందాడు మహిషుడు. శాంబరీ విద్యలో ప్రవీణుడై తాను కోరిన రూపం ధరించగలిగి, రంభుని కుమారుడుగా దానవుల చేత గూడా గౌరవింపబడి మాహిష్మతీ పట్టణం రాజధానిగా చేసుకుని భూలోకంలో, పాతాళంలో తన పాలన నెలకొల్పాడు. శుక్రాచార్యుల ఆదేశంతో బ్రహ్మదేవుని తపస్సుతో మెప్పించి స్త్రీ చేత తప్ప ఇతరులెవరి వల్లా మరణం లేకుండా వరం పొందడంతో అతని దృష్టి స్వర్గం వైపు మరలింది. ఇంద్రుని యుద్ధంలో అవలీలగా ఓడించి అతని సింహాసనాన్ని కైవసం చేసుకున్నాడు మహిషాసురుడు.

★ ★ ★

"వైకుంఠవాసా, మహావిష్ణూ! మహిషాసురుని ఆగడాలు అంతకంతకు ఎక్కువైపోతున్నాయి. స్వర్గాన్ని కూడా జయించానన్న గర్వంతో నిరంకుశంగా ప్రవర్తిస్తూ ముల్లోకాలను భయభ్రాంతులను చేస్తున్నాడు. అతనిని నిర్జించే ఉపాయం సెలవియ్యండి స్వామీ!" అంటూ దీనంగా మొరపెట్టుకున్నారు దేవతలందరు శ్రీహరిని దర్శించి.

"ఇంద్రాది దేవతలారా! త్రిలోకాధిపత్యం లభించడంతో అహంకారంతో సాధుజనాలను హింసిస్తూ, అధర్మమార్గంలో సంచరిస్తూ లోకకంటకుడైన ఆ దానవుడు మనందరి చేత అవధ్యుడుగా వరం పొందాడు కదా! అందుకే అతడిని అంతమొందించడానికి జగన్మాత, ఆదిపరాశక్తి స్వయంగా పూనుకుంటున్నది! అదుగో అలా చూడండి!"

మహావిష్ణువు చెప్పడం ఆపేసరికి అందరికి ఆశ్చర్యానందాలు కలిగిస్తూ దివ్యప్రభలు వెదజల్లుతూ సాక్షాత్కరించింది దేవీమాత వారి ఎదుట.

సహస్రభుజాలతో విద్యుత్ప్రభలతో వెలుగొందుతున్న దేవి దివ్యమంగళ రూపాన్ని చూస్తూ జయ జయ ధ్వానాలు చేసారు దేవతలందరూ! అసుర నాశనానికై సంసిద్ధమైన మాత రూపంలో త్రిమూర్తుల తేజం విలీనమైంది. ఆనందోత్సాహాలతో ప్రస్తుతిస్తూ దేవతలందరూ భక్తితో వివిధాయుధాలు సమర్పించారు. అందరివైపు ప్రసన్నంగా చూస్తూ సింహవాహనారూఢురాలైన దేవి మహిషుని నగరం సమీపించి భూనభోంతరాళు దద్దరి

ల్లేలా శంఖారావం చేసింది.

★ ★ ★

"ఏమిటీ ప్రకృతి వైపరీత్యం! సముద్రాలు వుప్పొంగి ప్రవహిస్తున్నాయి. కులపర్వతాలు బ్రద్దలౌతున్నాయి. భూమ్యాకాశాలు దద్దరిల్లేలా ఎక్కడ నుండి వినవస్తున్నది ఆ శంఖారావం? ఎవరు చేస్తున్నారు?"

అంతఃపుర కవాటం దగ్గర నిలబడి దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు మహిషుడు. అంతలో "జయము జయము దానవేంద్రా! పరమాద్భుతమైన దృశ్యం చూసి వస్తున్నాము మేము. ఆకాశమార్గంలో సహస్ర బాహువులలో దివ్యాయుధాలు ధరించిన ఒక దివ్యకాంత సింహవాహనారూఢురాలై కన్పించి తమరిని యుద్ధానికి ఆహ్వానిస్తూ శంఖం పూరిస్తున్నది. ప్రభువులు వెంటనే బయలుదేరకపోతే సర్వనాశనం సంభవించవచ్చు" అంటూ విన్నవించారు వడివడిగా వచ్చి ప్రణామాలు చేసిన దానవ సేనాధిపతులు బాష్కల దుర్ముఖులు.

"ఏమిటి? ఒక కాంత ఈ మహిషాసురుని యుద్ధానికి ఆహ్వానించడమా? దుర్ముఖా, బాష్కలా! వెళ్లండి, తక్షణం మన దానవుల బలపరాక్రమాలు ఆమెకు తెలియచెప్పి సాదరంగా నా సమ్ముఖానికి తీసుకురండి. అంతటి వీర వనిత మా పట్టమహిషి కాదగినది. తిరస్కరిస్తే యుద్ధంలో జయించి, బంధించి తోడ్కొని రండి. వెళ్లండి" అంటూ ఆజ్ఞాపించాడు మహిషుడు.

★ ★ ★

బాష్కల దుర్ముఖులు తెచ్చిన సందేశాన్ని తిరస్కరించి యుద్ధం ప్రారంభించింది దేవీమాత. తన నెదిరించి నిలిచిన బాష్కల, దుర్ముఖులను, అసిలోమ బిడాలాక్ష్యులను, చిక్షుర తామ్రులను అలవోకగా జయించి దానవ సేనను రూపుమాపింది. ఆ దేవి బాణాల ధాటికి తట్టుకోలేక కకావికలైన సైనికులు కొందరు ఎలాగో రాజప్రాసాదం చేరి మహిషునికి తెలిపారు దుర్వార్తమానం.

"ఒక్క కాంత అపారమైన దానవసేనను అమిత పరాక్రమవంతులైన దానవ సేనాపతులను నిర్జించిందా! బాగు, బాగు. స్వయంగా వెళ్లి చూడవలసిందే" అనుకుంటూ యక్ష విద్యతో నవయౌవ్వన సుందరాకారుడుగా రూపు ధరించి తరలి వెళ్లాడు మహిషుడు. దేవి దివ్యరూపం చూసి మోహభరితుడైనాడు.

"ఓ దివ్యకామిని! భువనైక మోహినివైన నిన్ను చూస్తుంటే యుద్ధం చేయడానికి నాకు మనస్కరించడం లేదు సరికదా నిన్ను పట్టమహిషిగా పొందాలన్న కోర్కె అంతకంతకు అధికమౌతున్నది. త్రిలోకాధిపతినైన నాకు దేవేరి అయ్యే అదృష్టాన్ని జారవిడుచుకోకు. నా కోరిక మన్నించు" అన్నాడు కాంక్షాపూరిత. దృష్టిని ఆమెపై నిలిపి.

ఆ మాటలకు ఫక్కున నవ్వింది దేవి.

"అజ్ఞానాంధకారంలో కొట్టుమిట్టాడుతున్న నీకు నేను సామాన్య కాంతలా గోచరించడంలో ఆశ్చర్యం లేదు. దానవాధమా! దేవతల ప్రార్థనతో నిన్ను నిర్జించడానికి రూపుదాల్చిన నా ముందు అసందర్భప్రలాపనలు మాని యుద్ధానికి సిద్ధపడు" అన్నది గంభీరంగా.

"హ! దేవతల కోసం రూపుదాల్చి వచ్చావా? అయితే తప్పక నిన్ను యుద్ధంలో జయించి నా వశం చేసుకుంటాను. కాచుకో!" అంటూ సుందరాకారం విడిచి భీకరాకారం ధరించాడు మహిషుడు.

దేవీ, మహిషుల సంగ్రామం ప్రారంభమైంది. దేవతలు అదృశ్యంగా ఆకాశమార్గాన నిలిచి ఆతురతతో చూస్తున్నారు వాళ్ల పోరుని. భీకర రాక్షస రూపంలో కొంతసేపు, మహిషం, ఏనుగు, సింహం మొదలైన జంతువుల రూపాలలో కొంతసేపు మాయా యుద్ధం సాగించాడు మహిషుడు. అతని చేష్టలు వినోదం కలిగిస్తుంటే తాను కూడా వివిధ రూపాలు దాలుస్తూ నవరాత్రులు సాగించింది దేవీమాత మహిషునితో సంగ్రామం. చివరకు సర్వదేవతల ప్రార్థనలు మన్నించి తీక్షణమైన వాడి చూపులతో ఆ దానవుడి మీదకు లంఘించి అతని శిరస్సు పాదాలక్రింద త్రొక్కిపెట్టి శూలంతో సూటిగా హృదయాన్ని ఛేదించింది. మహిషాసురుడు నిజరూపంతో గిలగిలలాడుతూ కొట్టుకుని మరణించాడు.

కళ్లనుండి విస్ఫులింగాలు రాలుస్తూ, నల్లని కేశపాశం యమపాశంలా జీరాడుతుంటే శూలాన్ని అసురుని రొమ్మునుండి పెకలిస్తున్న మాత భీకర రూపం భీతిగొలుపుతుంటే "మహిషాసుర మర్దిని, నీకు శత సహస్ర ప్రణామాలు. మహిషుని వధించి మూడు లోకాలకు శాంతిని ప్రసాదించిన నీకు నమోవాకాలు. నీ ఉగ్రరూపాన్ని ఉపసంహరించి కరుణార్ద్రవీక్షణాలు ప్రసరింపజేసి మమ్మల్ని ధన్యులను చేయి మాతా!" అంటూ వేడుకున్నారు దేవతలు, నారదాది మునులు.

వాళ్ల స్తుతులకు ప్రసన్నురాలై సౌమ్యరూపం దాల్చింది దేవీమాత.


మహిషాసురుని మరణంతో తిరిగి సస్యశ్యామలమై, సుభిక్షమైన పరిసరాలు పరికిస్తూ దాపునే వున్న పర్వతాగ్రాన కొద్దిసేపు సుఖాసీనురాలై విశ్రమించింది. దేవతలు, ఋషి, మునిగణాలు, సిద్ధ, సాధ్య, గంధర్వ విద్యాధరాది లోకవాసులు అందరూ ఆ దేవీ దర్శనంతో పులకించిపోయారు. భక్తిప్రపత్తులతో నృత్య, గీత వాద్యాలతో సంస్తుతిస్తూ మాతను అలరించారు. అక్కడ శాశ్వతంగా నెలకొని భువిని పునీతం చేయమని ప్రార్థించారు. వాళ్ల కోరిక మేరకు శిలారూపంలో వెలిసి, అందరికీ అభయప్రదానం చేసి అంతర్ధానం చెందింది దేవి మహిష మర్దినిగా కొనియాడబడుతూ!

★ ★ ★

"మహారాజా! మాధవ వర్మా! అలనాడు మహిషాసుర మర్దిని విశ్రమించిన పర్వతప్రాంతమే ఈ ఇంద్రకీలాద్రి సుమా! అదుగో! భక్తుల కోరిక మేరకు శిలారూపం దాల్చిన ఆ దేవీమూర్తిని తిలకించు. ముఖకమలంలో శంకరుని తేజం, సహస్రబాహువులలో శ్రీహరి తేజం, పాదపద్మాలలో బ్రహ్మతేజం నిక్షిప్తమై, సహస్రబాహువులలో శూలం, ఖడ్గం, చక్రం, గద, చాప, పరిఘాల వంటి దివ్యాయుధాలు ధరించి దివ్యప్రభలతో వెలుగొందుతున్న ఆ మాతను చిత్తశుద్ధితో ఆరాధించు. నీ బాహుబలానికి, దేవీమాత కరుణతోడై శత్రుభయం లేక నీ విజయపురి శాంతి సౌభాగ్యాలతో విలసిల్లుతుంది."

"అగస్త్యమునీంద్రా! మీకు నా శతకోటి ప్రణామాలు. ఋషులలో అగ్రగాములైన మీ దర్శనభాగ్యం, ఆశీస్సులు లభించాయి. తప్పక ఆ దేవిని ఆరాధించి ధన్యుడనవడానికి ప్రయత్నిస్తాను. ఆ దేవి ఆరాధనాక్రమం నాకు ఉపదేశించి ధన్యుడిని చేయండి" ముకుళిత హస్తాలతో వేడుకున్నాడు మాధవవర్మ.

"ఇదుగో! దేవి నవార్ణామంత్రం లిఖించిన యంత్రం! 'ఓం ఐంహ్రీం క్లీం చాముండాయై విచ్చే!' అన్న ఈ మంత్రాన్ని శుచిగా ఏకాగ్రతతో ధ్యానించు. ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి మొదలు నవమి వరకు ఉపవాస దీక్ష వహించి, ఋత్విజుల సహాయంతో అగమోక్తంగా దేవి మూర్తిని పూజించు. ఈ నవరాత్రులలోనే శైలపుత్రి, బ్రహ్మచారిణీ, చంద్రఘంటా, కూష్మాండా, స్కంధమాతా, కాత్యాయనీ, కాళరాత్రి, సిద్ధిదాత్రి అనే నవ దుర్గల రూపాలతో మహిషాసురునితో యుద్ధం చేసింది ఆ మహిషాసుర మర్దిని! అతడినేకాక దుర్గమాసురుడు, శుంభనిశుంభులు, చండముండులు- ఇలా ఎందరో క్రూర రాక్షసులను ఈ పర్వదినాలలోనే సంహరించి మూడు లోకాలలో శాంతిభద్రతలు నెలకొల్పింది. శ్రీరాముడు నవరాత్ర దీక్ష వహించి దేవి అనుగ్రహంతో దశమినాడు రావణ సంహారం కావించిన విషయం జగత్ప్రసిద్ధంకదా! అందుకే ఈ నవరాత్రులలో యుద్ధ విజయం కోరి క్షత్రియులు ఆ మాతను ఆరాధిస్తారు. నీవు వారిని అద



**శమీ శమయతే పాపం**
**శమీ శత్రువినాశిని**
**అర్జునస్య ధనుర్ధారి**
**రామస్య ప్రియదర్శిని**

విరాటరాజు కొలువులో అజ్ఞాతవాసం చేస్తున్నారు పాండవులు. విరాటరాజు కొలు వులో చేరేముందు పాండవులు తమ ఆయుధాలను వస్త్రంలో శవాకారంలో చుట్టి ...మ్మిచెట్టు (శమీవృక్షం)పై దాచారు. అవి ఎవరి కంట... ...నా పడినా చెట్టు మీద శవం ఉందని భ్రమపడతారని ...ావించారు. వారి అజ్ఞాతవాసం పూర్తికావచ్చింది. ఈలో... ఉత్తర గోగ్ర హణ సమయం ఆసన్నమైంది. యుద్ధం ...యువలసిన పరిస్థితి ఏర్పడింది. బృహన్నల రూపంలో... ...న్న అర్జు నుడు విజయదశమి రోజున జమ్మిచెట్టు... ...నుంచి ఆయుధాలను తీసుకుని శత్రువులపై విజయం సాధిం చాడు. అప్పటి నుంచి జమ్మిచెట్టును పవిత్ర వృక్షంగా భావించి విజయదశమి రోజు ఆ చెట్టుకు పూజ చేయడం తరతరాల నుంచి ఆచారంగా వస్తోంది. శమీ వృక్షాన్ని పూజించడం వల్ల పాపాలు పోతాయి. శత్రు వులు నాశనం కావడమేకాక విజయం చేకూరుతుందనే విశ్వాసంతో జమ్మిచెట్టును పూజిస్తారు.

# శమీవృక్షం ప్రాధాన్యత

మనం చేసే పూజావిధానాల్లో, ఆచారాల్లో అన్నింటి లోనూ ఒక అంతరార్థం వుంది. మనం పూజించే చెట్లు, పువ్వులు అన్నీ ఎంతో విశిష్ట గుణాలు కలవిగానే వుంటాయి. విజయదశమికి అందరూ పూజించే జమ్మి చెట్టు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. మన ఆరోగ్యం విషయంలో కూడా జమ్మిచెట్టు ఉపయోగప డుతుంది.

శమీ వృక్షానికి సంస్కృతంలో శమీ, శివా, మాంగల్య, లక్ష్మి, శుభదా, పవిత్ర, సురభి అనే పేర్లున్నాయి. ఏ పేరుతో పిలిచినా ఇవన్నీ శుభకరమైనవే. ఆయుర్వేద మందులలో శమీవృక్షం ఆకు, పువ్వులు, విత్తనాలు, చెట్టు బెరడు అన్నీ ఉపయోగిస్తారు.

విజయదశమినాడు ఈ చెట్టును మన పూర్వీకులు పూజించేవారేమో అదే నేటికీ ఆచారంగా కొనసాగుతోంది. ఈ చెట్టును పూజించి దాని ఆకులు పెద్దవారికి ఇచ్చి కాళ్లకు దణ్ణం పెట్టి ఆశీర్వచనం పొందుతారు. సమ వయస్కులకిచ్చి ఒకరినొకరు హత్తుకుంటారు. జమ్మి ఆకునే బంగారం అంటూ పిల్లలు, పెద్దలు అందరూ ఒకరికొకరు నేటికీ ఇచ్చుకుంటుంటారు. ఆ ఆకులను చాలారోజులు దాచుకునేవారు కూడా ఉన్నారు.

**-డి.చందువంశీ**

ర్యంగా తీసుకుని దేవీమాత అనుగ్రహ... పొందు" అంటూ ఆశీర్వదించి అదృశ్యుడైనాడు అగ...్యముని.

ఆ ఉపదేశం ప్రకారమే దేవిని ఆరాధి... ఆమె అను గ్రహానికి పాత్రుడైనాడు మాధవవర్మ! అ... ధర్మపాల నలో విజయపురి ప్రజలు శాంతి సౌభాగ్య...ంతో జీవిస్తు న్నారు. ఒకనాడు-

"మహారాజా! మహారాజా! అన... జరిగిపో యింది" అంటూ ఆందోళనగా అంతఃపు...నికి వచ్చిన మంత్రిని "ఏం జరిగింది మహామంత్రి? ... పొరుగురా జైనా మన మీదకు యుద్ధానికి సంసిద్ధుడ...తున్నాడా?" అని ప్రశ్నించాడు మాధవవర్మ.

"అటువంటి వార్తేమీ కాదు ప్రభూ... యువరాజు సుధర్ముడు వనవిహారం చేసి వస్తుంటే అత... అశ్వం ఒక ముదుసలిని ఢీకొని ఆ వృద్ధురాలు వెంట... మరణించిం దిట. యువరాజు పొరబాటు వల్లే అలా జ...గిందనీ, అత డిని కఠినంగా శిక్షించాలనీ ఆమె అనుయ...ములు మీకు మొరపెట్టుకోవడానికి వచ్చి రాజప్రాసాద... వద్ద నిరీక్షిస్తు న్నారు" అంటూ విషయం వివరించాడు ...ంత్రి.

అతను చెప్పినది విన్న మాధవర్మ కొ...తసేపు దీర్ఘా లోచనలో మునిగిపోయాడు. తర్వాత తే...కుని "తప్పు చేసిన వారు తప్పక దండనార్హులు. అంద... స్వపర తారతమ్యం వుండరాదు. యువర...జు నిర్లక్ష్యం వల్లనే ఆ వృద్ధురాలు ప్రాణ... కోల్పోయింది గనుక స్త్రీ హంతకుడైన ...త నికి మన శిక్షాస్మృతి అనుసారం మ... దండన విధిస్తున్నాను. యువరాజ...ు వెంటనే బంధించి శిక్ష అమలుచేయండి. ... విషయం వేచివున్న వాళ్లకు తెలి...చే యండి" అన్నాడు గంభీరంగా.

"ప్రభూ! ఏమిటీ తీర్పు. మన వం...ం కురం, ఎన్నో నోముల పంటగా జన్మి...న గారాలపట్టికి ఇంతటి కఠిన శిక్ష వి...స్తు న్నారా?" అంటూ ఘొల్లుమన్నది మహారాణి.

మాధవవర్మ చలించలేదు. ఇతరులకు న్యాయం చేకూర్చడానికి పుత్రవాత్సల్యాన్ని దిగమ్రింగి శిక్ష అమలు జరిపించాడు. రాజాజ్ఞ ప్రకారం ఉరితీయబడి ప్రాణాలు కోల్పోయిన యువరాజు మృతదేహం అంతిమ సంస్కా రాల కోసం రాజప్రాసాదానికి తీసుకురాబడింది.

"కుమారా! సుధర్మా!" అంటూ హృదయ విదార కంగా రోదిస్తున్న మహారాణిని ఊరడిస్తున్నాడు మాధవ వర్మ. అంతలో ఎవరూ వూహించని విధంగా "అమ్మా ఏం జరిగింది?" అంటూ లేచి కూర్చున్నాడు సుధర్ముడు.

దిగ్భ్రాంతితో చూస్తున్న వాళ్ల ఎదుట సాక్షాత్కరిం చింది దేవీమాత.

"మాధవవర్మా, నీ న్యాయవర్తనం, పరిపాలనా దక్షత ప్రశంసనీయాలు. అందుకే నీ పుత్రుడిని పునర్జీవితుడుని చేసాను. నీ కీర్తి ఆచంద్రతారార్కంగా నిలుచుగాక! నీ పురంలో ప్రజలు సకల సంపదలతో సుఖ సంతోషాలతో జీవింతురుగాక" అంటూ ఆశీర్వదించింది.

మాత అనుగ్రహంతో కనకవృష్టి కురిసి విజయపురి కనకపురమనే నామాన్ని సంతరించుకుంది.

ఆ కనకధారలు చూసి ఆనందంతో, భక్తిపారవ శ్యంతో పులకించిపోతూ, "మాతా కనకదుర్గా! నీకివే మా శతకోటి ప్రణామాలు!" అంటూ నమస్కరించాడు మాధవవర్మ.

★ ★ ★

మాధవవర్మ పరిపాలించిన విజయపురే ఈనాటి విజయవాడ. కనకవర్షం కురిపించి 'కనకదుర్గ'గా ఆరా ధింపబడుతున్నది దేవీమాత ఆనాటి నుండి! అధర్మపరు లను శిక్షిస్తూ, ధర్మాన్ని పరిరక్షించే మహిషాసురమర్దిని ఇంద్రకీలాద్రి మీద కనకదుర్గగా నిలిచి భక్త జనావళి పూజలందుకుంటున్నది. ప్రక్కనే జలజలమని పారు తున్న కృష్ణానదీ తరంగాలలో సుస్నాతులై మాత దివ్య మంగళరూపాన్ని దర్శిస్తూ ఆదిశంకరాచార్యులు-

**'అయిగిరి నందిని నందిత మోదిని విశ్వవి నోదిని నందినుతే!**

**గిరివర వింధ్య శిరోధిని వాసిని విష్ణువిలా సిని జిష్ణునుతే!!**

**భగవతి హేశితి కంఠ కుటుంబిని భూరి కుటుంబిని భూరికృతే!**

**జయజయ జయహే, మహిషా సుర మర్దిని రమ్యకపర్దిని శైల సుతే!!'**

-అంటూ ప్రస్తుతించారు.

ప్రసన్న వదనంతో, కరుణార్ద్రవీక్షణాలు ప్రసరింపజేస్తూ భగవతి మహిషాసురమర్దిని భక్తజనావళిని సదా పరిరక్షిస్తూనే వుంటుంది.

**సర్వేజనా సుఖినోభవంతు**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

★

